

# ఘనంగా శ్రావణ మాసం పూజలు

గుంటూరు, ఆగస్టు 5, ప్రభాతవార్తః మండలంలోని పలు ఆలయాల్లో శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు జరిపారు. లాలుపురం శాంకరీ మాత ఆలయం, చల్లావారిపాలెం పుట్టలమ్మతల్లి, చౌడవరం లలితా పీఠంతో పాటుగా అంకిరెడ్డిపాలెం, తురకపాలెం, మల్లవరం, పొత్తూరు తదితర గ్రామాల్లోని ఆలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక అలంకారాలను ఏర్పాటు చేశారు. కొన్ని చోట్ల మహిళా భక్తులచే సామూహిక కుంకుమ పూజలు కొనసాగించారు.




# ఘనంగా 'సెల్ఫీ విత్ ఫ్లాగ్'

గుంటూరు రూరల్, ఆగస్టు 5, ప్రభాతవార్తః గుంటూరు రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 'సెల్ఫీ విత్ ఫ్లాగ్'ను నిర్వహించారు. స్వాతంత్ర్య వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ వేడుకను జరిపారు. కార్యక్రమంలో ఎమ్పీడీవో వి.సుజాత, ఈవో పీఆర్‌డీ కర్నాటి శ్రీనివాసరావు, ఎఈవో ఖుద్దూస్, ఏఈ రమేష్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ వెంకటేశ్వరరెడ్డి, హౌసింగ్ ఏఈ సత్యనారాయణ, గ్రామ కార్యదర్శులు రాయల్(చినపలకలూరు), శ్రీనివాసరావు(వెంగళాయపాలెం), రాయప్ప(తురకపాలెం), సచివాలయం అధికారులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# 'బిడ్డలకు తల్లిపాలు అమృతంతో సమానం'

గుంటూరు మెడికల్, ఆగస్టు 5, ప్రభాతవార్త : తల్లిపాడు బిడ్డకు అమృతంతో సమానమని గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి అన్నారు.తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని యువ నారీస్ హెల్త్‌కేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బాలింతల వార్డులో తల్లులకు మెడికల్ కిట్లు,పౌష్టికాహారం,పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రభావతి మాట్లాడుతూ పాలిచ్చే విధానాన్ని తల్లులు గుర్తించి బిడ్డలకు తప్పనిసరిగా పాలు ఇస్తే వారు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని స్పష్టంచేశారు.ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ షమసుల్తానా తల్లిపాలు ప్రాధాన్యత



వివరిస్తూ తల్లిపాలిస్తే స్త్రీ సౌందర్యం తగ్గిపోతుందనే అపోహల్లో వాస్తవం లేదన్నారు.అవశ్యకత గురించి తల్లులకు అవగాహన కల్పించారు.అలాగే మహిళలు రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.యువనారీస్ హెల్త్ కేర్ ఆర్గనైజేషన్ ద్వారా వివిధ వ్యాధుల పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సుల్తానా సేవలను కొనియాడి డాక్టర్ ప్రభావతి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గైనాకాలజి విభాగాధిపతి డాక్టర్ వెంకటేశ్వరరావు,నర్సింగ్ సూపరింటెండెంట్ తులశమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 'జీవన వ్యయాన్ని పెంచేస్తున్న నిత్యావసరాల ధరలు'

గుంటూరు కల్చరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త : రోజురోజుకీ అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతూ జీవన వ్యయాన్ని అధికం చేస్తుందని 8ఏండ్ల క్రితం ఉన్న కుటుంబ జీవన వ్యయం ఆయా కుటుంబాల అవసరాల ననుసరించి నేడు రూ.5వేల నుండి రూ.10వేలకు పెరిగిందని అవగాహన



నిర్వహించిన చర్చగోష్టిలో మేధావులు, విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. సంస్థ కార్యాలయంలో "అమృతోత్సవాల వేళ ఆహార కొరత" అంశంపై చర్చ జరిగింది.చర్చలో విద్యావేత్త చంద్రయ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఆహార సంక్షోభం తలెత్తనున్నదని వ్యవసాయ నిపుణులు అంచనా వేస్తున్నారని ముంచుకొస్తున్న వాతావరణ సంక్లిష్టతలు ప్రజల అన్ని జీవన రంగాలను అతలాకుతలం చేస్తున్నాయన్నారు.సీనియర్ ఇంజనీర్ ఎన్.సదాశివమ్ మాట్లాడుతూ గతంలో ఎనాడు లేని విధంగా నిరుద్యోగం తాండవిస్తుందని,ఉద్యోగ ఉపాధి అవకాశాలు తగ్గిపోయి సరైన ఆదాయం లేక సతమతమవుతున వారికి కనీసం ఆహార భద్రత కల్పించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు.చర్చలో ప్రిన్సిపాల్ ఆర్.వి.సింగరయ్య వెంకటరత్నం,తదితరులు ప్రసంగించారు.

# గుంటూరు వార్త



# యార్డుకు 18వేలకు పైగా మిర్చిబస్తాల రాక



గుంటూరు, ఆగస్టు 5,ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 18,402 బస్తాల మిర్చి శుక్రవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 19,403 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 3,876 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.8,000నుంచి 25,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.15,000నుంచి 26,500 వరకు, 273 నంబర్ రకం రూ.20,000 నుంచి రూ.25,500 వరకు, 341 నంబర్ రకం రూ.11,000 నుంచి 26,000 వరకు, తేజ రకం రూ.7,000నుంచి రూ.23,000వరకు, బాడిగి రూ.15,000 నుంచి 26,000వరకు,తాలురకం రూ.4,500 నుంచి రూ.12,000 వరకు ధరపలికింది.

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రత వేడుకలు

గుంటూరు విద్య, ఆగస్టు 5, ప్రభాతవార్త : స్థానిక సంగడిగుంటలోని జైన్ హైస్కూల్లో భక్తిశ్రద్ధలతో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని విద్యార్థినులు ఘనంగా నిర్వహించారు.సాంప్రదాయ దుస్తులతో తెలుగుదనం ఉట్టిపడేలా పట్టుపావడాలు,పరికిణీలు ధరించి విద్యార్థినులు సందడి చేశారు.ఈ సందర్భంగా జైన్ హైస్కూల్ డైరెక్టర్ ఎం.డి.మున్ను మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నతనం నుండి సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయాలన్నారు.మరుగున పడుతున్న తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు.ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్ పి.కనకదుర్గ, విద్యార్థినులు,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సుధాస్వామి ఆధ్వర్యంలో వ్రతాలు

విజయవాడ(గవర్నర్‌పేలట),ఆగస్టు 5,ప్రభాతవార్త:న శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా లెనిన్ సెంటర్ లోని ఓం శ్రీ షిర్డి నాగసా యిబాబా-నాగమానసాదేవి మందిరంలో మందిర వ్యవస్థాపకులు సుధాస్వామి అధ్వ ర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలను నిర్వహించారు. నాగమానసాదేవిని వర లక్ష్మి పూజల ను నిర్వహించారు. అమ్మవారికి 18 పిండి వంటలు అమ్మవారికి నైవేద్యంగా సమర్పిం చారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకోవడంతో మందిర ప్రాంగణం భక్తులతో కిటకిటలలాడింది. మందిర వ్యవస్థా కులు సుధాస్వామి అధ్వర్యంలో మహిళలలకు తాంబూళం,వస్త్రాలను ఆయన తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. కనకమేడల భరత్ భూషన్-శివపార్వతి దంపుతులు, లంకా ఇందిర, ఉమ, వరలక్ష్మి,పద్మ సౌజన్యంతో భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.



# ఘనంగా గంజి చిరంజీవి జన్మదిన వేడుకలు

మంగళగిరి, ఆగస్టు 5, ప్రభాతవార్త : మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంజి చిరంజీవి జన్మదిన వేడుకలు దళిత సోదరుల ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీచేశారు.అనంతరం చినకాకాని అనాథ శరణాలయంలో కేక్ కట్ చేసి భోజనం,పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో బెజ్జం రామకృష్ణ,గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి కుక్కమళ్ళ సా ్వమి,కట్టెపోగు వెంకయ్య,ఈపూరి కోటయ్య,మల్లవరపు వెంకట్,నెల్లిమిల్లి దాసు,చొప్పర రోశయ్య,కంచర్ల శివప్రసాద్,షేక్ ఖాశీం,తిరుమలశెట్టి శేషగిరిరావు,మొరంపూడి ప్రసాద్,గరికపాటి ప్రసాద్, నూకతోటి రవి,అంచ అరినాథ్‌బాబు,పెరికలపూడి కాగావు, కట్టెపోగు శ్రీనివాస్,బస్సా నాగరాజు ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# సేద్యంలో విప్లవాత్మక మార్పులు

జగ్గయ్యపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త : రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తీసుకున్న విప్లవాత్మకమైన నిర్ణయాలలతో లబ్ధిదారుల కండ్లలో ఆనందం తొణికిసలాడుతోందని ప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం జరిగిన నూతన పింఛన్ల పంపిణీ సభలో పాల్గొన్న ఉదయభాను మాట్లాడుతూ మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన వారితోపాటు నూతనంగా వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా మంజూరైన 451 మంది లబ్ధిదారులకు పెన్షన్స్ పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ కొనసాగుతోందని, 62,79,486 మంది లబ్ధిదారులకు రూప.1,596.77 కోట్లను ప్రభుత్వం అందిస్తుందన్నారు. అలాగే జగ్గయ్యపేట మండలంలో 451 మందికి కొత్తగా మంజూరైన పెన్షన్లు కూడా ఇక నుండి వారికి ప్రతినెలా 1వ తేదీన తెల్లవారుఝామునుండే పంపిణీ అవుతాయని అన్నారు. కాగా కార్యక్రమంలో చిల్లకల్లు గ్రామ ముఖ్యనాయకులు, పలు గ్రామాల సర్పంచులు, నాయకులు, అధికారులు, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిటీలో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

గుంటూరు కల్చరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాయలంలో శ్రీపద్మావతి కళ్యాణమండపం వేదికగా విశేషంగా పాల్గొన్న సువాసినులతో శ్రీవరలక్ష్మీ వ్రతాలు ఆలయ ప్రధానపూజారి మాధవాచారి బృందం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య మరియు కార్యవర్గ నిర వ్వహణతో పూజల జరిగాయి.మహా హారతి అనంతరం తీర ్ధప్రసాద వితరణ జరిగింది.స్థానిక అరండల్‌పేటలోని శ్రీఅష్టలక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామివార్ల దేవస్థానంలో ఆలయ ప్రధాన పూజారి మర్రిపాటి ప్రసాద్ బృందం ఆధ్వర్యంలో అమ్మవారికి ఉదయం అభిషేకాలు,గణపతి పూజ,విశేష పారాయణాలు అనంతరం అమ్మవారికి బంగారు కలువపూలతో పూజలు నిర్వహించారు.అధికసంఖ్యలో పాల్గొన్న సువాసినులచే వరలక్ష్మి వ్రత విశేషాలను వివరిస్తూ మర్రిపాటి ప్రసాద్ పూజలు నిర్వహించారు.మహాహారతి,మంత్రపుష్పం అనంతరం తీర్ధప్రసాద వితరణ జరిగింది.సిద్దార్ధ నగరల ఆరవ లైనులోని శ్రీ కనకమహాలక్ష్మి మందిరం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ విజయస్వామి ఆధ్వర్యంలో శ్రీ కనకమహాలక్ష్మి అభిషేకాలు,ప్రత్యేకపూజలు,విశేష అలంకారం చేశారు.సువాసినులచే వరలక్ష్మి వ్రతం నిర్వహించారు.మహాహారతి మంత్రపుష్పం అనంతరం తీర్ధప్రసాద వితరణ జరిగింది.

# కార్మికులు కూర్చునే అర్హతలేదా?

ప్రత్తిపాడు, ఆగస్టు 5, ప్రభాతవార్త : ప్రత్తిపాటి మరియరాణి అధ్యక్షతన సచివాలయ సిబ్బందికి,వాలంటీర్లు పారిశుద ్య కార్మికులకు గొట్టిపాడు గ్రామవార్డు సచివాలయంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశానికి ఈఓపిఆర్డీ ఎం.మోషే పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో ఇంటి పన్ను వసూళ్ళు,తడి,పొడి చెత్తను వేరుచేసి ఎస్‌డబ్ల్యూపిసి షెడ్డుకు తరలించు విధానాన్ని వివరించారు.వాలంటీర్లు సక్రమంగా పనిచేయాలని లేనిచో షోకాజ్ నోటీసులు అందిస్తామన్నారు.ఈ సమావేశానికి సచివాలయ సిబ ్బంది-10,వాలంటీర్లు-34,పారిశుద్య మరియు గ్రీన్ అంబాసిడర్లు



కలపి- 20,మొత్తం 64మంది కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉండగా దాదాపు 50 మంది మాత్రమే హాజరైయ్యారు.ఇదిలా ఉండగా గ్రామంలో గ్రామ పరిశు భ్రతకై "ముందంజలో ఉండి ప్రధాన పాత్ర పోషించేది పారిశుద్యకార్మికులనే చెప్పుకోవాలి" ముందంజలో ఉండి పనిచేసే కారి ్మకులను గొట్టిపాడు సచివాలయంలో శుక్రవారం జరుగు సమావేశంలో ముందువరుసలోనే కార్మికులను నిలువకాళ్ళపై నిలబెట్టి అధికారులు సమావేశం నిర్వహించారు.ఈ నిర్వాకంపై ఇది అధికారుల వివక్షతా లేక కార్మికులు కూర్చునే అర్హతలేదా...నిలువకాళ్ళపై నిల్చొన్న ముందువరుసే మా స్థానమేమోనని కార్మికులు చెవుల్లో గుసగుసలు మొదలైయ్యాయి.ప్రోటోకాల్ పాటించని అధికారులు,సహజంగా ఇలాంటి సమావేశాలు నిర్వహించేటప్పుడు ప్రోటోకాల్ ప్రకారం,ఏబిసి గ్రేడ్‌గా వరుసలను స్థానిక సిబ్బందిచే అధికారులు ఏర్పాటుచేయిస్తారు.అలాంటిది ఏమీలేకుండా వారిష్టమొచ్చినట్లు అధికారులు నిర్లక్ష్యవైఖరిగా సమావేశం నిర్వహిస్తున్నారనేందుకు ముందువరుసలో "ముందంజగా" నిలబడిన ఈ పారిశుద్ధ్య కార్మికులే నిదర్శన చిత్రం అని చెప్పుకోవచ్చు, సమావేశానికి హాజరైన 50మంది కూర్చునేందుకు కుర్చీలను ఏర్పాటు చేయలేక పోతే పెద్దపెద్ద సమావేశాలు నిర్వహించేటప్పుడు ఎంతమందిని నిలువకాళ్ళపై అధికారులు నిలబెడతారోనని అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆంజనేయప్రసాద్,గుమస్తా వెంకట్రామయ్యలు ఉన్నారు.

# వీడియోల రూపంలో ఎల్ఇడి స్క్రీన్‌పై అవగాహన

విజయవాడ క్రైం,ఆగస్టు 5,ప్రభాతవార్త : నేరాలను అరికట్టాలనే ఉద్దేశ్యంతో నగర పోలీస్ కమీషనర్ క్రాంతిరాణా టాటా ఆదేశాల మేరకు చేరువ నేర నియంత్రణ అవగాహన వాహనం ద్వారా ప్రజలకు శుక్రవారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధి లోని నిజాంపేట,గాంధీ విగ్రహం సెంటర్ ఏరియా లోని ప్రజలకు పోలీస్ అధికారులు,సిబ్బంఆది చేరువ వాహనం ద్వారా దిశ యాప్ వలన కలిగే ఉపయోగాల గురించి, సైబర్ నేరాలు ఏ విధంగతా జరుగుతున్నాయి,తీసుకున్న జాగ్రత్తల గురించి ఎల్‌హెచ్ఎంయస్ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం,అప విషయాల గురించి, మహిళ సంబంధిత నేరాల గురించి,చిన్న పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏంటి అనే విషయాల గురించి, నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చిన్న చిన్న వీడియోల రూపంలో ఎల్ఇడి స్క్రీన్‌పై ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ సుబ్రహ్మణ్యం,స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంటత్ సబ్ ఇనస్పెక్టర్ వంశీ,దిశా పోలీస్ స్టేషన్ మహిళా సబ్ ఇనస్పెక్టర్ రేవతి,ఎచ్‌టియుఏ హెడ్ కానిస్టేబుల్ శివ,దిశా పోలీస్‌స్టేషన్ సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం



**పొన్నూరు, ఆగస్టు 5,ప్రభాతవార్త:** దేవాదాయధర్మాదాయశాఖ అడ్వయిజర్‌గా బ్రాహ్మణ మహాసభ నాయకుడు జ్వాలాపురపు శ్రీకాంత్‌ను నియమించడం పట్ల బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు పివిఎస్ఎస్‌వి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. నియామకం అయినప్పటి నుండి రెండు సంవత్సరాలపాటు ఈ పోస్టులో శ్రీకాంత్ కొనసాగుతారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. శ్రీకాంత్ నియామకం పట్ల బ్రాహ్మణ మహాసభ సభ్యులు దేశిరాజు శ్రీనివాసరావు, డిబిజి తిలక్, న్యాయవాదులు ఎంపిఆర్కే విఠల్ ప్రసాద్, ఎఆర్‌కెఎస్టీ సాయి, మునిపల్లె మురళి, రామశాస్త్రి, కొలను మంగనాధరావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాలు

**పొన్నూరు, ఆగస్టు 5,ప్రభాతవార్త:**



మండల, పట్టణ పరిధిలోని పలు దేవాలయాల్లో, నివాసాలలో ప్రజలు శుక్రవారం వరలక్ష్మి వ్రతాలను భక్తిశ్రద్ధలతో ఆచరించారు. వేకువ జామునే తలంటు స్నానాలు కానిచ్చి దేవాలయాలకు వెళ్ళి కుంకుమార్చనలు నిర్వహించారు. పలువురు తమ ఇండ్లలోనే అమ్మవారిని వేంచేపు చేసుకొని వ్రతాలను ఆచరించారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాలను రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. అమ్మవారికి ప్రీతిపాత్రమైన ప్రసాదాలను తయారు చేసి సమర్పించారు. దేవాలయాల్లో అర్చకులు వరలక్ష్మి వ్రత మహాత్మ్యమును భక్తులకు వివరించారు. జీబీసి రోడ్డు మార్జిన్లో కొలువై వున్న కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కమిటి సభ్యులు ఏర్పాట్లు చేశారు.

## సహకార సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారం

**చేబ్రోలు(పొన్నూరు), ఆగస్టు 5,ప్రభాతవార్త:** నూతన పాలక వర్గం రైతుల ప్రయోజనానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య సూచించారు. మండల పరిధిలోని వేజండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన పాలక వర్గం ప్రమాణస్వీకారోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ రైతాంగానికి రుణ సదుపాయాలు, ఎరువులు, తదితర అవసరాలను తీర్చే విధంగా నూతన కమిటి కృషి చేయాలని కోరారు. నూతన ఛైర్మన్ చందు సాంబశివరావు, డైరెక్టర్లుగా కూరుకుల ముక్తేశ్వరరావు, ఉయ్యూరు వెంకటేశ్వరమ్మ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటి సభ్యులు మాట్లాడుతూ రైతు ప్రయోజనాల కోసం ప్రభుత్వ నిబంధనలకు లోబడి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



నూతన కమిటిని అభినందిస్తున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తదితరులు

## సమస్య పరిష్కారానికి కార్మికుల ధర్నా

**పొన్నూరు, ఆగస్టు 5,ప్రభాతవార్త:** భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐలాండ్ సెంటర్లో భవన నిర్మాణ సంఘం, ఏఐటియుసి సంయుక్త ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా భవన నిర్మాణ కార్మికుల క్లెయింలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులు చనిపోయినప్పుడు వైఎస్సార్ బీమా కూడా ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. భవన నిర్మాణ కార్మికుల కుమార్తె ప్రసవించిన సందర్భంలో రూ.20వేలు ఆర్థిక సహాయం భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నుంచి ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఇవ్వకపోవడం విచారకరమన్నారు. రాష్ట్రం మొత్తం మీద ఇప్పటికి 40వేల కుటుంబాలకు ఇవ్వాల్సిన ఆర్థిక సహాయాన్ని ప్రస్తుత ప్రభుత్వం ఎగొట్టి మొండి చేయిచూపిస్తుందన్నారు. ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోతే రానున్న కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో పగడాల వెంకటేశ్వరరావు, మిక్కిలి జాన్, బాబు, ఏడుకొండలు, బుజ్జి శేషు, రవి తదితరులు పాల్గొన్నారు.





## ఎంపిడిఓగా సుధారాణి



**పొన్నూరు, ఆగస్టు 5,ప్రభాతవార్త:** పొన్నూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా తుమాటి సుధారాణి శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా చేబ్రోల మండల పరిషత్ కార్యాలయం నుంచి ఇక్కడికి బదిలీ అయ్యారు. గతంలో అనేక మండలాల్లో పనిచేసిన అనుభవం ఉందని, పొన్నూరు మండలంపై పూర్తి అవగాహన పెంచుకొని అభివృద్ధి దిశగా అడుగులు వేస్తామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు.

## బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**పొన్నూరు, ఆగస్టు 5,ప్రభాతవార్త:** గుంటూరు జీడీసిసి బ్యాంకు ఛైర్మన్ సీతారామాంజనేయులు(లాలుపురం రాము)ను పొన్నూరు వైకాపా నాయకుడు, కాపు సంఘం నాయకుడు అంబటి వెంకటేశ్వరరావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ ఏడాది మీ ప్రాంతంలో ఏయే పంటలు వేస్తున్నారు. బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తున్నాయా..? తదితర విషయాలపై మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలుపై ప్రజలు ఏమనుకొంటున్నారు..? అర్హులందరికీ అందుతున్నాయా? అనే విషయాలను అంబటిని అడిగి తెలుసుకొన్నారు. బ్యాంకు సేవలను రైతులు సద్వినియోగం చేసుకొనేలా చైతన్యం తేవాలని రాము అంబటికి సూచించారు. అంబటి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా కిలారి వెంకట రోశయ్య బాధ్యతలు చేపట్టాక అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధపెట్టి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని చెప్పారు. కిలారి వెంకట రోశయ్య అధికారం చేపట్టాక ప్రజోపయోగ కార్యక్రమాలు ఎన్నో చేశారని, ప్రజల్లో మంచి నాయకుడిగా పేరు తెచ్చుకొన్నారని జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ రాముకు వివరించారు. రాము మాట్లాడుతూ రానున్న రోజుల్లో మళ్ళీ వైకాపా అధికారంలోకి వస్తుందని, ప్రతి కార్యకర్త, నాయకుడు అంకితభావంతో పనిచేయాలని సూచించినట్లు అంబటి చెప్పారు.



జీడీసిసి బ్యాంకు ఛైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైకాపా నాయకుడు అంబటి వెంకటేశ్వరరావు

## గర్భిణీస్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

**కసుకర్రు(పొన్నూరు), ఆగస్టు 5,ప్రభాతవార్త:**

తల్లిపాలు బిడ్డకు శ్రేష్టకరమని, బిడ్డలకు తల్లిపాలు తాపించాలని ఐసిడియస్ సీడిపిఓ ఎస్.వెంకటరమణ కోరారు. మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ తల్లిపాలు తాపించడం ద్వారా బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. గర్భిణీస్త్రీలు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యవంతంగా పుట్టేందుకు ప్రభుత్వం తల్లిపాలపై వారం రోజుల పాటు అవగాహనా సదస్సులు నిర్వహిస్తుందన్నారు. అనంతరం గర్భిణీస్త్రీలకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆషావర్కర్లు, అంగన్‌వాడీలు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## జాయింట్ అజమాయిషీ ద్వారా ఈ క్రాప్ నమోదు

**నిజాంపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త:** జాయింట్ అజమాయిషీ ద్వారా ఈ క్రాప్ నమోదు రైతుకు ఎంతో లాభమని తహశీల్దార్ ఎం శిరీష అన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వ్యవసాయశాఖ సిబ్బందికి, విఆర్‌ఓలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు సంక్షేమ పథకాలు సమగ్రంగా రైతులకు చేరాలంటే ఈ క్రాప్ మహత్తర కార్యక్రమమన్నారు. ప్రతి కౌలు రైతుకు సిసిఆర్‌సి కార్డు అందించాలన్నారు. సున్నావడ్డీ రుణాలు, ప్రకృతి వైపరీత్యాలలో పంట నష్టం, క్రాప్ ఇన్స్యూరెన్స్‌కు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా రైతులే పండించిన పంటలు అమ్ముకోవటానికి ఈ క్రాప్ తప్పనిసరని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి సయ్యద్ ఇక్బాల్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీ ప్రసన్న, ఇన్‌చార్జ్ ఆర్‌ఐ వేణు, ఎఇఓ వంశీ తదితరులు పాల్గొన్నారు.



విఆర్‌ఓల, వ్యవసాయశాఖ సిబ్బంది సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ ఎం శిరీష

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశ భక్తిని చాటుకోవాలి

**నిజాంపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశ భక్తిని చాటుకోవాలని ఇండియన్ కోస్ట్ గార్డ్ నిజాంపట్నం డిప్యూటీ కమాండెంట్ సివి టోమి పిలుపునిచ్చారు. అజాదీ కా అమృత మహోత్సవ్, హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎఠికెపేటలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఐటిఐ కళాశాలల ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం విద్యార్థులకు పలు సూచనలు చేశారు. దేశం గురించి, స్వాతంత్ర్యపోరాటం గురించి వివరించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రజల్లో దేశ భక్తిని పెంపొందించుకునేందుకు, భావి తరాలకు స్వాతంత్ర్య స్ఫూర్తిని అందించేందుకు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు మోపిదేవి హరనాధ్, ఐటిఐ ప్రిన్సిపాల్ ఎన్ సుధాకరబాబు, ప్రధాన నావిక్ అజయ్‌బాబు, జడ్‌పిటిసి ఎన్ సుబ్బయ్య,నాజర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మెరైన్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది, పాల్గొన్నారు.



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతున్న ఇండియన్ కోస్ట్‌గార్డ్ స్టేషన్ డిప్యూటీ కమాండెంట్ సివి టోమి

## ఘనంగా వరలక్ష్మీ వ్రత పూజా కార్యక్రమాలు

**రేపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త:**



పవిత్ర శ్రావణ మాసం రెండవ శుక్రవారం సందర్భంగా పట్టణంలోని వివిధ ఆలయాల్లో అమ్మవారికి మహాలక్ష్మీ అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని గ్రామదేవత బూర్గులమ్మ అమ్మవారు ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు నందివెలుగు భాను సుధాకర్ గురుకుల్ అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేశారు. పేటేరులోని శ్రీ మహాలక్ష్మీ గుండెపాటెమ్మ అమ్మవారు భక్తులకు ధనలక్ష్మీగా దర్శనమిచ్చారు. ఉప్పూడి రోడ్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, పాతపట్నంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

## వృద్దులకు చీరలు పంపిణీ

**రేపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త:** పేదలకు సహాయం చేయటం అభినందనీయమని మున్సిపల్ ఛైర్‌పర్సన్ కట్టా మంగ అన్నారు. సచివాలయ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించినందుకు శుక్రవారం పట్టణంలోని 22, 24 వార్డులలోని సచివాలయ సిబ్బంది వృద్దులకు చీరలు పంపిణీ చేశారు. సిఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్లు టికెవి గుప్త, జి ప్రశాంత్‌కుమార్, కౌన్సిలర్ బేతపూడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## మండల సర్వేయర్‌గా కె దర్శన్

**రేపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త:** సర్వే కోసం వచ్చిన వారికి సత్వరమే పనిచేసేందుకు చర్యలు తీసుకుంటామని నూతనంగా సర్వేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన కె దర్శన్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సాధారణ బదిలీలలో భాగంగా రేపల్లె వచ్చారన్నారు.

## ప్రతి కుటుంబానికి ఆర్థిక సమానత్వం కల్పించటమే లక్ష్యం

**చెరుకుపల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబానికి ఆర్థిక సమానత్వం కల్పించటమే సిఎం జగన్మోహనరెడ్డి ప్రధానలక్ష్యమని ఎంపిపి మత్తి దివాకరరత్నప్రసాద్ అన్నారు. మండలంలోని 16 గ్రామ పంచాఇయతీల పరిధిలో నూతనంగా మంజూరైన 431 పింఛన్‌లను



శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. మండల కేంద్రమైన చెరుకుపల్లిలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ బి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్నదని, వాటిని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి మర్రివాడ పావని, మండల వైసిపి కన్వీనర్ డి వెంకటేశ్వరరెడ్డి, తహశీల్దార్ ప్రశాంతి, ఉపాధ్యక్షుడు పైనం రంగారెడ్డి, నాయకులు బండారు రామారావు, పంచాయితీ కార్యదర్శులు మురళీకృష్ణ, దొగేంద్రకుమార్, సురేష్‌బాబు, సర్పంచ్‌లు కామినేని కోటేశ్వరరావు, చెన్ను శివమ్మ, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల వేలంపాటద్వారా రూ.3,40,256 ఆదాయం

**రేపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త :**

పట్టణంలోని , నగరంలోని ఎస్ఇబి స్టేషన్ల పరిధిలో వాహనాల వేలంపాటలో భాగంగా 19 వాహనాలకు గాను 5 వాహనాలు వేలంపాటలో పోవటం జరిగింది. ఇందులో 23 మంది ఆక్షన్‌లో పాల్గొనటం జరిగింది. 5 వాహనాలు జిఎస్టీతో మొత్తం రూ.3,40,256లు చలానా రూపంలో ప్రభుత్వానికి జమ చేయటం జరిగింది. అప్‌సెట్ ప్రైస్ మీద 32 శాతం పెరుగుదలగా నమోదుకాబడింది.

## సిఎం బాపట్ల పర్యటనను విజయవంతం చేయాలి

**బాపట్ల,ఆగస్టు4,ప్రభాతవార్త:** నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో ఈ నెల 11వ తేదిన జరుగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటన సందర్భంగా సభ ఏర్పాటుకు పట్టణంలోని బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల, ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాలలలోని



ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సభా స్థలాలను పరిశీలిస్తున్న మంత్రి మేరుగ, డిప్యూటీ స్పీకర్ కోనా, లేళ్ళ అప్పిరెడ్డి, తలశీల రఘురామ్, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ వకుల్ జిందాల్

ప్రాగణాన్ని శుక్రవారం పరిశీలించారు. అనంతరం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ జగనన్న విద్యాదీవేన కార్యక్రమాన్ని బాపట్ల జిల్లాలో ప్రారంభించడానికి ముఖ్యమంత్రి వైఎస జగన్ ఈ నెల 11వ తేదిన వస్తున్నారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను 96శాతం అమలు చేశారన్నారు. జగనన్న విద్యాదివేన పదకం నాల్గవ విడతను బాపట్లలో సిఎం ప్రారంబిస్తారన్నారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికి నూరుశాతం సంక్షేమ పద కాలు అమలు చేయడానికి సిఎం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాలలో ముఖ్యమంత్రి సభా వేదిక ఏర్పాటు చేయడానికి స్థలాన్ని పరిశీలించటం జరిగిందన్నారు. ముక్యమంత్రి కోసం హేలీప్యాడ్‌ను ఆర్ట్స్ అండ్ కళాశాలలో, ఎస్పీ కార్యలయం ప్రాంగణంలో స్థలాలను పరిశీలించటం జరిగిందన్నారు. సిఎం పర్యటనను విజయవతం చేయడానికి అధికారులు కృషి చేయాలని అదేశాలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో డిపూ ్యటీస్పీకర్ కోనా రఘుపతి, ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి, ముఖ ్యమంత్రి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ తలసీల రఘురామ్, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జిల్లాఎస్పీ వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, మున్సిపల్ కమీషనర్ బానుప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## భావదేవుని నూతన రథం నిర్మానానికి అన్నం రూ.15లక్షలు వితరణ

**బాపట్ల, ఆగస్టు5, ప్రభాతవార్త:** బాపట్లలో వేంచేసి యున్న బాపట్ల ప్రజల ఇలవేల్పు భావదేవుని నూతన రథం ఏర్పాటుకు తన వంతు సహాయంలో రూ.15 లక్షలు అందించే అవకాశం రావడం తన పూర్వజన్మ సుకృతం అని మాజి శాసనమండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర అన్నారు. స్థానిక భావన్నారాయణస్వామి దేవాలయంలో శుక్రవారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావదేవుని కి నూతన రథం నిర్మాణానికి ప్రభుత్వం రూ.1కోటి రూపాయలతో ప్రతిపాధనలు రూపొందించిందన్నారు. దానిలో ప్రభుత్వం 85 శాతం నిధులను ప్రభుత్వం అందిస్తుందని మిగిలిన 15 శాతం నిధులను తాను రూ.15 లక్షలు అందిస్తున్నామన్నారు. తనకు ఇంతటి అవకాశం రావడం భావదేవుని అశీస్సులు ఉన్నాయన్నారు. బాపట్ల వాసిగా తన వంతు బాధ్యతగా నూతన రథం నిర్మానానికి నిధులు అందించటం జరిగిందన్నారు. భావదేవుని అనుగ్రహంతో బాపట్ల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. ఆయన సేవలో అనేక సంవత్సరాలుగా తాను పునీతం అవుతున్నానన్నారు. దాదాపు 200 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన రథం శిదిలావస్థకు చేరుకుందన్నారు. రెండువందల సంవత్సరాల క్రితం నిర్మించిన రథంలో భావదేవుడు బాపట్ల పురవీదుల్లో ఊరేగించబడ్డారన్నారు. తాను బాపట్లలో పుట్టడం, బావదేవుని నూతన రథం నిర్మానానికి తన వంతుగా రూ.15లక్షల నిధులను అందించటం తన పూర్వజన్మ సుకృతంగా బావిస్తున్నాన న్నారు. అనంరతం ఆలయ ఈవో వెంకటేశ్వరరావుకు రూ.15లక్షల నగదు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి కటికంసుబ్బారావు, దర్మేంద్రరెడ్డి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.



భావన్నారాయణస్వామి దేవాలయ ఈవో వెంకటేశ్వర్లుకు రూ.15లక్షల చెక్కును అందిస్తున్న మాజి ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

## రైతులు,కౌలు రైతులు విధిగా ఈ క్రాప్ట్ బుకింగ్ నమోదు చేసుకోవాలి

**పిట్టలవానిపాలెం, ఆగస్టు5, ప్రభాతవార్త:** రైతులు, కౌలు రైతులు ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఈ క్రాప్ట్ బుకింగ్ నమోదు చేసుకోవాలని బాపట్ల సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ లక్ష్మి తెలిపారు. మండల పరిదిలోని ఖాజీ పాలెం గ్రామ రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న వ్యవసాయ సాంకేతిక సలహా మండలి సమావేశానికి ముఖ్య అతిధిగా ఎడిఏ లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్బంగా అమె మాట్లాడుతూ రైతులు విధిగా ఈ గ్రహ బుకింగ్ చేయించుకోవాలని ,చేయించుకొని వారికి ప్రభుత్వం అందించే ప్రయోజనాలు వర్తించవన్నారు. వ్యవసాయ శాఖ ప్రాధాన్యత అంశాలు అయినటువంటి పిఎం కిసాన్, ఈ క్రాఫ్ట్ బుకింగ్, కౌలు రైతు కార్డులు, వెబ్‌ల్యాండ్ డేటా నమోదు గురించి రైతులకు వివరించారు. వాస్తవ సాగు దారులను ఆర్థికంగా ఆదుకునే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సిసిఆర్‌సి కార్డులను గత మూడు సంవత్సరాలుగా జారీ చేస్తున్నారన్నారు. సిసిఆర్‌సి పత్రాల వలన యజమాని యొక్క హోక్కులకు ఎటువంటి బంగం వాటిల్లకుండా ప్రభుత్వం సబ్సిడీ పై ఇచ్చే విత్తనాలు ఎరువులు, పురుగు మందులు ఇతర వ్యవసాయ శాఖ వారి ప్రయోజనాలు మాత్రమే వాస్తవ సాగుదారులకు లబిస్తుందని, భూ యజమాని యొక్క భూ హోక్కులకు ఎటువంటి అటంకం కలుగదన్నారు. ప ంట మీద హోక్కు మాత్రమే వాస్తవ సాగు దారులకు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సత్యానంద్, ఎఈవో సుదర్శన్, మండల ఉపాధ్యక్షులు సీతారామరాజు, పిఎసిఎస్ ప్రసిడెండ్ దేవేందర్‌రాజు, ఖాజీపాలెం సర్పంచ్ ప్రసన్నరాజు, ఎంపిటీసి యోహాను, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులల్లో పరిశోధనా సామర్థ్యాలను పెంపోందించటమే కరిక్యులమ్ లక్ష్యం

**బాపట్ల, ఆగస్టు5, ప్రభాతవార్త:** విద్యార్థులల్లో పరిశోధనా సామర్థ్యాలను పెంపోందించటం, వారికి భవిష్యత్‌లో అవసరాల తీర్చేవిధంగా సిలబస్‌ను రూపొందించటమే కరిక్యులమ్ యొక్క ముఖ్య ఉద్ధేశ్యమని జాతీయ సాంకేతిక అధ్యాపక శిక్షణా సంస్థ భోపాల్ ప్రొఫెసర్ డాక్టర్ జాషువా ఎర్నెష్ట్ అన్నారు. స్థానిక బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 3వ తేది నుంచి నిర్వహిస్తున్న అవుట్‌కమ్ బేస్ట్ కంరిక్యులమ్ ,ఎగ్జామినేషన్ రిఫామ్స్ అనే అన్‌లైన్ వెబినార్ కార్యక్రమంలో శు క్రవారం జాషువా ఎర్నెష్ట్ రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిక్షా పత్రం రూపకల్పన అద్యాపకులు ఎటువంటి మెళుకవలు తీసుకోవాలి, పరిక్షాంశాల లక్షా ్యలు, సృష్టకరణల రూపకల్పన, పరిక్షా పత్రాల ప్రామాణీకాలపై ప్రసంగించారు. సహా రిసోర్స్ పర్సన్ శశికాంత్ మాట్లాడుతూ పరిక్షా పత్రాలు ఏ ఒక్క విద్యార్థికి అనుకూలంగా ఉండరాదన్నారు. తరగతి గదిలోని అందరి విద్యార్థుల యొక్క స్థాయిల అనుగుణంగా ప్రశ్నాపత్రాలు రూపొందించాలన్నారు. ప్రిన్సిపల్ నజీర్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగిన ఈ జాతీయస్థాయి వెబినార్‌లో దేశంలోని అనేక యూనివర్శిటీల, అనేక ఇంజనీరింగ్ కళాశాలల నుంచి అద్యాపకులు పాల్గోన్నారన్నారు. అంతేకాకుండా గత మూడు రోజులుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరూ అధ్యాపకులకు ఆయన అభినందనలు తెలిపారు. జాతీయ సెమినార్‌ను మొదటి నుంచి ఎంతో విజయవంతంగా నిర్వహించిన కళాశాల ఐక్యూఎసి కన్వీనర్ పి సుందర్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయంలో శ్రీరామనామ ఏకాహం..నేడ స్వామి వారి తిరుణాళ్ల

**యద్లపాడు, అగస్టు 5, ప్రభాతవార్త :**

శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయంలో శ్రీరామనామ ఏకాహం కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలో జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న శ్రీప్రసన్నాంజనేయ స్వామి వారి 30వ తిరుణాల సందర్భంగా హోమాలు, ప్రత్యేక పూజలు దంపతుల చేతనిర్వహింపజేశారు. 108బిందెల అవుపాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఉదయం నుండే ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. శనివారం తిరుణాల సందర్బంగా ప్రత్యేక పూజలతోపాటు శ్రీ సీతారామస్వామి వారి కళ్యాణము నిర్వహించటం జరుగుతుందని అలయ నిర్వాహకులు తెలుపుతున్నారు.



# నెహ్రూనగర్‌తండాలో కార్డన్ సెర్చ్



**దుర్గి, ఆగస్టు 5, ప్రభాతవార్త** :నెహ్రూనగర్‌తండాలో శుక్రవారం పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురజాల డిఎస్పీ జయరాం ప్రసాద్ పర్యవేక్షణలో కారంపూడి సి.ఐ జయకుమార్ ఆధ్వర్యంలో తండాలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. కారంపూడి, దుర్గి, రెంటచింతల పోలీస్ స్టేషన్ల పరిధిలోని సిబ్బంది ఇంటింటిని సోదాలు చేశారు. అనుమానిత వ్యక్తులను విచారించారు. ఈ సందర్భంగా సి.ఐ జయకుమార్ గ్రామస్తులతో సమావేశమై అసాంఘిక చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటుసారా తయారీకి పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. అనుమానిత వ్యక్తుల సంచారం కనిపిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో దుర్గి యస్.ఐ పాల్ రవిందర్, కారంపూడి యస్.ఐ రామాంజనేయులు, రెంటచింతల యస్.ఐ సమీర్‌భాషా, ఆయా స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

**విజయపురిసౌత్, ఆగస్టు 5 ప్రభాతవార్త** : పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, గురజాల డిఎస్పీ పర్యవేక్షణలో మాచర్ల రూరల్ సి.ఐ, ఎస్.ఐ.లు నాగార్జునసాగర్, మాచర్ల రూరల్, వెల్దుర్తి, నాగార్జునసాగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గల ఎకోనంపేట గ్రామంలో శుక్రవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో గ్రామంలో అనుమానంగా ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చినా, అనుమానాస్పదంగా ఉన్నా పోలీస్ సిబ్బందికి తెలియజేయాలన్నారు. లోన్ యాప్స్, సోషల్ మీడియా, ఆధార్, బ్యాంక్ సంబంధిత ఓటిపి ఫ్రాడ్ కేసులు, అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వచ్చిన, మీ వ్యక్తిగత సమాచారాన్ని, చారవనిలకు వచ్చే ఓటిపిలను ఎవరితో చెప్పవద్దని మొదలగు విషయాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల రూరల్ సి.ఐ. షేక్.సమీముల్లా, ఎస్.ఐ.లు అనీల్‌కుమార్‌రెడ్డి, వెల్దుర్తి ఎస్.ఐ. శ్రీహరి, రూరల్ ఎస్.ఐ.ఆదిలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.



కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్న సి.ఐ., ఎస్.ఐ.లు

# వైకాపా ఎం.పి.మాధవ్‌ను బర్తరఫ్ చేయాలి

## : మాజీ ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు

**నరసరావుపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త** : మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వైకాపా ఎం.పి.గోరంట్ల మాధవ్‌ను తక్షణమే బర్తరఫ్ చేయాలని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. హిందూపురం ఎం.పి.గోరంట్ల మాధవ్‌పై గతంలోనే క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. అటువంటి వారికి ఏ విధంగా ఎం.పి.పదవిని ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులుగా ఉండి సమాజానికి మార్గదర్శకులుగా ఉండాల్సిన వ్యక్తులే మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. గతంలో అంబటి రాంబాబు, అవంతి శ్రీనివాసరావు, జోగి రమేష్ వంటి వారు ఇదే విధంగా మహిళల పట్ల అభ్యంతరకరంగా ప్రవర్తించారని తెలిపారు. వైకాపాలో 50 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు కెడిఆర్ నివేదిక స్పష్టం చేసిందన్నారు. వివిధ సమస్యలతో మహిళలు అధికారపార్టీ నాయకుల వద్దకు వచ్చేందుకే భయపడుతున్నారన్నారు. ఇటువంటి ఎమ్మెల్యేలు, ఎం.పి.లపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు తెలిపారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు

# ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికి తీసుకెళ్ళాలి

**నరసరావుపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికి తీసుకెళ్ళాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో క్లస్టర్ సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ నాయకులను ఉద్దేశించి డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడారు. గత టిడిపి హయాంలో రాష్ట్ర అభివృద్ధి కోసం నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా చేసిన కృషిని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా పార్టీని గెలిపించే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, యూనిట్ ఇన్‌ఛార్జిలు, బూత్ ఇన్‌ఛార్జిలు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్ళాలన్నారు. ఎక్కువ ప్రాంతాలలో టిడిపి ఓట్లు తొలగించే లక్ష్యంగా వైకాపా ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. నాయకులు ఓట్ల చేర్పులకు సంబంధించి ఎటువంటి నిర్లక్ష్యాన్ని ప్రదర్శించవద్దన్నారు. పనితీరు ఆధారంగానే ప్రాధాన్యత ఉంటుందని డాక్టర్ అరవింద్‌బాబు స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కొవ్వూరి బాబు, వనమా పవన్, సలీం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ అరవింద్‌బాబు

# జామియా మసీదు నిర్మాణానికి ఎం.పి.మాగుంట రూ.5 లక్షలు విరాళం

**నరసరావుపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త** : శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి విజ్ఞప్తి మేరకు ఎం.పి.మాగుంట శ్రీనివాసరెడ్డి పట్టణంలో నిర్మాణంలో ఉన్న జామియా మసీదుకు రూ.5 లక్షలు విరాళం అందజేశారు. శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పార్టీ కార్యాలయంలో మసీదు నిర్మాణ కమిటీ సభ్యులకు రూ.5 లక్షలను అందించారు. తమ పార్లమెంట్ పరిధిలో లేకపోయినా పెద్ద మనస్సుతో ఎం.పి.శ్రీనివాసరెడ్డి రూ.5 లక్షలను అందించారని ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలిపారు. ఆర్థిక సహకారం అందించిన ఎం.పి.మాగుంట శ్రీనివాసరెడ్డికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో షేక్.ఖాజావలి, వరవకట్ట బాబు, షేక్.సుభాని తదితరులు పాల్గొన్నారు.



జామియా మసీదు నిర్మాణానికి రూ.5 లక్షలు అందించిన ఎం.పి.మాగుంట శ్రీనివాసరెడ్డి

# ఎస్.టి.హాస్టల్‌లో విద్యార్థినులకు సమస్యలు

**నరసరావుపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త** : స్థానిక రామిరెడ్డిపేటలోని ఎస్.టి.హాస్టల్‌లో విద్యార్థినులకు తరచుగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం 3 వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే విద్యార్థినుల కొరకు ఏపి ట్రైబల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలలో 200 మంది వరకు విద్యార్థినులు ఉన్నారు. ఇటీవల వంట మనిషి పూర్ణిమ తరచుగా సెలవులు పెడుతున్నారు. దీంతో విద్యార్థినులకు భోజనం సమయానికి అందడం లేదు. కమాటిగా ఉన్న మరియమ్మకు, వాచ్‌ఉమెన్ ధ్యానమ్మకు ప్రిన్సిపాల్ కుమారి వంట చేసే బాధ్యతను అప్పగించారు. వారికి చూపు సరిగా కనిపించకపోవడంతో వారు ఇబ్బంది పడుతున్నారు. ప్రిన్సిపాల్ కుమారి తమను తరచుగా వంట చేయాలని ఇబ్బంది పెడుతున్నట్లు తెలిపారు. మరో వైపు విద్యార్థినులు సైతం ఆహారం సమయానికి అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. సమస్యపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# ఎరువులు, పురుగు మందుల దుకాణాలలో తనిఖీలు

**నరసరావుపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త** : పట్టణంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలలో ఏడిఏ మస్తానమ్మ ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి. ఈ సందర్భంగా మస్తానమ్మ డీలర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఎరువులు, పురుగు మందుల డీలర్లు ఎంఆర్‌పి ధరలకు మించకుండా రైతులకు విక్రయించాలన్నారు. ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో యూరియా 6100 మెట్రిక్ టన్నులు, డిఏపి 700 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ 6800 మెట్రిక్ టన్నులు రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. రైతు భరోసా కేంద్రాలలోనూ ఎరువులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# అఖిలపక్షం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం

**నరసరావుపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త** : స్థానిక సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, రాష్ట్ర తెలుగురైతు నాయకులు, ఎల్ఐసి ఏజెంట్ ఆర్గనైజేషన్, సమైక్యాంధ్రప్రదేశ్, ముస్లిం జేఏసి, యుటిఎఫ్,





సమావేశంలో మాట్లాడుతున్న అఖిలపక్షం నాయకులు

శ్రామిక మహిళా సంఘం నాయకులు ఏఐటియుసి, టిడిపి నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనుమోలు లక్ష్మీశ్వరరెడ్డి, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, ఇ.మస్తాన్‌రెడ్డి, భాగ్యశ్రీదేవి, డి.శివకుమారి, ఎస్.కె.జిలానీమాలిక్, శేఖర్, ఉప్పలపాటి రంగయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు. ఉపాధిహామీ పథకాన్ని నీరుగార్చే విధంగా నిబంధనలను అమలు చేస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలను అదుపులో పెట్టాలన్నారు. విద్య, వైద్య రంగాలను బలోపేతం చేయాలన్నారు. కేంద్రం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని నాయకులు పేర్కొన్నారు.

# మ్యాక్స్‌విజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ భవనానికి శంకుస్థాపన

**నరసరావుపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త** : పట్టణంలో నూతనంగా మ్యాక్స్‌విజన్ సూపర్ స్పెషాలిటీ భవన నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే గోపిరెడ్డి భూమిపూజ నిర్వహించారు. శంఖుస్థాపన కార్యక్రమంలో డాక్టర్ రామలింగారెడ్డి, డాక్టర్ సరస్వతీ, డాక్టర్ చెంచిరెడ్డి, డాక్టర్ శాంతిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ కంటి వైద్య నిపుణులు డాక్టర్ రామలింగారెడ్డి ఆధ్వర్యంలో పల్నాడు ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించే విధంగా నూతన భవన నిర్మాణ ఏర్పాటు సంతోషకరమన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంత ప్రజలకు మ్యాక్స్‌విజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లోనే అధునాతన వైద్యసేవలు అతి తక్కువ వ్యయంతో లభిస్తాయనే ఆకాంక్షను ఎమ్మెల్యే గోపిరెడ్డి వ్యక్తం చేశారు. డాక్టర్ రామలింగారెడ్డి మాట్లాడుతూ పల్నాడు ప్రాంత ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తమ వైద్య సేవలను అందుకుంటూ ఎన్నో సంవత్సరాలుగా ఆదరిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే విధమైన సహకారాన్ని అందించాలనే ఆకాంక్షను డాక్టర్ రామలింగారెడ్డి వ్యక్తం చేశారు.



భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, డాక్టర్ రామలింగారెడ్డి, డాక్టర్ సరస్వతి

# యడవల్లిలో సంపద తయారీ కేంద్రం పరిశీలన

**చిలకలూరిపేట, ఆగస్టు5,ప్రభాతవార్త:** మండలంలోని యడవల్లి గ్రామంలో శుక్రవారం చెత్తనుండి సంపద తయారీచేసే కేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారి జి వసంతబాబు పరిశీలించారు. ఆయనతోపాటు చిలకలూరిపేట తహసిల్దార్ జి సుజాత, మండల అభివృద్ధి అధికారి హేమలత, పంచాయితి రాజ్ ఎఇ, గ్రామ రెవెన్యూ అధికారి, యడవల్లి పంచాయితి కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



# అడ్డరోడ్డు సెంటర్ వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ దంపతులు

**చిలకలూరిపేట, ఆగస్టు5,ప్రభాతవార్త:**

పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్ వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుఝామున రెండు వేరువేరు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. మార్టూరు నుంచి చిలకలూరిపేట వైపు ద్విచక్రవాహనంపై వస్తున్న దంపతులను లారీ ఢీకొట్టడంతో వాహనంపై ప్రయాణిస్తున్న దంపతులు రోడ్డుపై పడిపోయారు. వారికి తీవ్రగాయాలు అవ్వడంతో 108 సిబ్బంది ప్రాధమికి చికిత్స అందించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అదే ప్రాంతంలో ఒంగోలునుంచి విజయవాడ వైపు వెళ్లున్న కారును నెల్లూరి నుంచి విశాఖ వెళుతున్న లారీ ఢీకొట్టడంతో కారు పూర్తిగా ధ్వంసంఅయినది. పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి రెండుకేసులలో వివరాలు సేకరించిరు. రెండు ప్రమాదాలు జాతీయ రహదారిపై ఒకే సమయంలో జరగడంతో 3 కిలోమీటర్లమేర వాహనాలు నిలిచిపోయాయి. వాహనదారులు ఇబ్బందులకు గురిఅయ్యారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించారు.

# మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిల్చిన వర్షపు నీరు

**చిలకలూరిపేట, ఆగస్టు5,ప్రభాతవార్త:** పట్టణంలో లోతట్టు ప్రాంతాలలో, ఖాళీ ప్రదేశాలలో వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలని మున్సిపల్ అధికారులు పట్టణంలో ప్రచారం చేస్తున్నారు. ఇదే పరిస్థితి మున్సిలప కార్యాలయ ఆవరణలో శుక్రవారం కురిసిన వర్షానికి నీరు నిలిచిపోయి ఉంది, ద్విచక్రవాహనాలు పార్కింగ్ చేసే ప్రాంతమంతా వర్షపునీరు వెళ్లే అవకాశం లేకపోవటం, ఆ ప్రాంతం చుట్టూ సిపి రోడ్డు నిరా ్మణం, ఆ ప్రాంతం ఆ రోడ్డుకంటే తక్కువగా ఉండటంతో నీరు బయటకు వెళ్లే అవకాశం లేక నిలబడిపోయాయి. మున్సిపల్ అధికారులు పరిస్థితిని గమనించి ఆ ప్రాంతాన్ని కూడా సిపి రోడ్డు నిర్మాణం కాని, పడిన వర్షపు నీరు వెళ్లే మార్గాన్ని ఎర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# నూతనంగా మంజూరైన 456 పించన్లు పంపిణీ

**చిలకలూరిపేట, ఆగస్టు5,ప్రభాతవార్త:** పురపాలక సంఘపరిధిలో 2022-23 సంవత్సరానికి మొదటి విడతగా నూతనంగా మంజూరైన 456 ఫించన్లను శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఎర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చక్కల గోవిందరావులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, 9వ వార్డు కౌన్సిలర్ చింతపల్లి విల్సన్, వైసిపి నాయకులు తాళ్ల అంజిరెడ్డి, సుజాత, మున్సిపల్ సిబ్బంది పాల్గొనా న్నరు.



# ఎంపిడిఒ కార్యాలయంలో వరలక్ష్మీ వ్రతం

**దుర్గి, ఆగస్టు 5, ప్రభాతవార్త** :దుర్గి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శు క్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఎంపిపి ఏచూరి సునీతాశంకర్, ఎంపిడిఒ బాలునాయక్‌లు వ్రత కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హర్‌ఘర్ తిరంగ కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరలక్ష్మీ వ్రత విశిష్టతను, హర్ ఘర్ తిరంగ నాల్గవ రోజు చేపట్టిన కార్యక్రమాల విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో ఈఒపిఆర్‌డి గుప్తా, వైసిపి నాయకులు ఏచూరి సాయిశంకర్, ఎపివో వెంకటేశ్వర్లు, ఎఈ వెలుగొండారెడ్డి, ఎపియం, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# లారీ- మినీ లారీ ఢీ కొన్న ఘటనలో ఒకరు మృతి

## మినీ లారీలో 60 బస్తాల రేషన్ బియ్యం

**వినుకొండ, ఆగస్టు5,ప్రభాతవార్త:** ఎదురెదురుగా వస్తున్న లారీ - మినీలారీ ఢీ కొన్న ఘటనలో లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని రామిరెడ్డిపాలెం జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు కర్నూలు వైపు వెళుతున్న నవత ట్రాన్స్‌పోర్టు లారీ వినుకొండ వైపు వస్తున్న అశోక్ లేలాండ్ మినీ లారీ రామిరెడ్డిపల్లి సమీపంలోకి రాగానే ఎదురెదురుగా ఢీ కొన్నాయి. లారీ తిరగబడటంతో అందులోని డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయి మృతి చెందాడు. మినీ లారీలో 60 బస్తాల రేషన్ బియ్యం ఉన్నట్లు తెలిసింది. మినీ లారీలో ఉన్న వ్యక్తులు ఎవరనేది తెలియలేదు. మృతి చెందిన డ్రైవర్ ఎన్టీఆర్ జిల్లా కంకిపాడు మండలం కొలవెల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అని సమాచారం. సమాచారం తెలుసుకున్న ఎస్సై చెన్నకేశవులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి రేషన్ బియ్యాన్ని సీఎస్టీటికి అప్పగించి కేసు నమోదు చేశారు.



# అక్రమ రేషన్ బియ్యం స్వాధీనం

## 65 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్ - 2 ఆటోలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**నూజెండ్ల, ఆగస్టు5,ప్రభాతవార్త:** అక్రమ బియ్యానికి అడ్డు అదుపు లేకుండా వ్యాపారం చేస్తున్న సంఘటన మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలుగు చూసింది. త్రిపురాంతకం నుంచి కొత్త నాగిరెడ్డిపల్లిలోని ఒక రైస్ మిల్లుకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంను పోలీసులకు అందిన సమాచారం మేరకు శుక్రవారం ఉదయం రెండు ఆటోల్లో తరలిస్తున్న 65క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మిల్లు వద్ద రెండు ఆటోలు నుంచి రేషన్‌ను దింపుతున్న సమయంలో పోలీసులు రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని ఆటోలను సీజ్ చేశారు. ఈ మేరకు రైస్ మిల్లు యజమాని లేళ్ళ రామయ్యపై, ఇద్దరు ఆటో డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపారు.



# తల్లిపాలతోనే బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం

**వినుకొండ, ఆగస్టు5,ప్రభాతవార్త:** తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా వినుకొండ ఏ సెక్టార్ పరిధిలోని కుమ్మరి బజారు 2 సెంటర్ నందు బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ ఏ సెక్టార్ సూపర్‌వైజర్ డి. కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించడం ద్వారా బిడ్డల్లో వ్యాధి నిరోధక శక్తి మెండుగా ఏర్పడుతుందన్నారు. తల్లిపాలతోనే బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో టి. శ్రీదేవి, ఎస్.కె రోష్‌నార, ఎస్ మరియమ్మ, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.




# అధిక ధరలకు ఎరువులు విక్రయాలు చేస్తే కఠిన చర్యలు.

**కారంపూడి, ఆగస్టు 5, ప్రభాతవార్త** : రైతులకు అధిక ధరలకు ఎరువులు అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖాధికారి ఐ మురళి అన్నారు. శుక్రవారం కారంపూడిలోని అరుణ్ ఆగ్రో ఏజెన్సీస్ ఎరువుల షాపును తనిఖీ చేశారు. స్టాకు రిజిష్టర్, బిల్లు బుక్ లైసెన్ పరిశీలించారు. ఎంఆర్‌పి ధరలకంటే అధిక ధరలకు అమ్మకం చేస్తే సహించమన్నారు. అనంతరం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో విఎఎ, విహెచ్ఎ, ఎంపిఈఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కౌలు రైతులకు కార్డులు వెంటనే విడుదల చేయాలని, ఆర్‌బికె లరైతులకు ఎరువులందించాలన్నారు. ఎరువుల నిల్వలు రైతులు ఏ ఏ పంటలు వేశారనేది ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలన్నారు. పొలాల గట్ల వెంట రైతులు కందులు వేయాలని, వాటిని ఆన్‌లైన్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో యలమందారెడ్డి తదితరులున్నారు.



# నాణ్యమైన ఎరువులు రైతులకు అందించాలి

**మాచర్ల, ఆగస్టు 5, ప్రభాతవార్త** : పట్టణ, మండలంలోని రైతులకు ఎరువులు సకాలంలో, ఎంఆర్‌పి ధరలకు అందించాలని ఎడిఎ జగదీశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులను అమ్మాలన్నారు. కల్తీవి అమ్మినా, నిల్వ చేసినా చర్యలు తీసుకుంటామన్నారు. షాపులలో స్టాకు పాయింట్‌లు, రికార్డులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



తనిఖీ చేస్తున్న దృశ్యం

# ప్రతి ఇంట వరలక్ష్మి దేవి వ్రతాలు

**కారంపూడి, ఆగస్టు 5, ప్రభాతవార్త** : అష్టైశ్వరాలు కల్పించాలని కోరుతూ మహిళలు ప్రతి ఇంటిలో సామూహి వరలక్ష్మిదేవి వ్రతాలను శుక్రవారం జరుపుకున్నారు. అమ్మవారిని ప్రతిష్టించి పూజలు చేశారు. అత్యంత ఇష్టమైన శ్రావణమాసంలో సకల సౌకర్యాలు నెరవేరాలని అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పల్నాటి ప్రజల ఆరాధ్య దైవమైన వీర్లంకమ్మకు ఆర్యవైశ్య మహిళలు బోనాలు చెల్లించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. వర్షాలు సానుకూలంగా పడి పంటలు పండి వ్యాపారాలు సమృద్ధిగా కొనసాగాలని కోరుకున్నారు. ఉదయం నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి దేవాలయంలో మహిళలు వరలక్ష్మీ వ్రతాలు చేశారు. దేవస్థాన ఛైర్మన్ చల్లా ప్రసాద్ దంపతులు పాల్గొన్నారు. పెదకొదమగుండ్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సామూహిక వరలక్ష్మి దేవి వ్రతాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవాలయాలకు వచ్చి భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు

# ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తా

**కారంపూడి, ఆగస్టు 5, ప్రభాతవార్త** : ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సిఐ దార్ల జయకుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో వైసిపి యూత్ మండల అధ్యక్షులు చిలుకూరు చంద్రశేఖర్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, వెంకటేశ్వరరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ జయకుమార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూస్తానన్నారు. సమస్యాత్మక గ్రామాల పై నిఘా ఏర్పాటు చేస్తానన్నారు.



